నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం
31 జనవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

## ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి



**రాజకీయ పార్టీ నేతలతో సమావేశం**
**ప్రవర్తన నియమాలను పాటించాలి**
**సమావేశం నిర్వహించిన కలెక్టర్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి కృష్ణ – గుంటూరు గ్రాడ్యుయేట్స్ యంయల్ సి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహాయ, సహకారాలు అందించాలని రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ కోరారు. గురువారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, డి ఆర్ఓ షేక్. ఖాజావలి, ఆర్డిఓ కె. శ్రీనివాస రావు లతో కలసి కృష్ణ – గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరతనగండ్ల వాసు, భారతీయ జనతా పార్టీ తరుపున చరక కుమార గౌడ్,

మిగతా 3వ పేజీలో



## కందులు కొనుగోలు చేయండి మహా ప్రభో!

**మాచవరం మేజర్ న్యూస్**

మాచవరం మండలంలో రైతు సేవ కేంద్రాల ద్వారా కంది పంట చేసిన రైతులకు ప్రభుత్వం ద్వారా కందులు కొనుగోలు చేసి ప్రభుత్వ కంది పంట మద్దతు ధరను రైతులు అందించే విధంగా చూడాలని రైతులు తెలియజేస్తున్నారు. కంది పంట మిషన్ ద్వారా కంది పంట కోయటం ప్రారంభించడం జరిగింది. వ్యవ సాయ శాఖ ద్వారా కందుల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని రైతులు వాపోతున్నారు. వ్యాపా ్స్తులు తక్కువ ధరకే కందులు కొనుగోలు చేస్తున్నారని ప్రభుత్వం మద్దతు ధర రైతులు అందే విధము చూడాలని ప్రభుత్వాన్ని రైతులు వేడుకొనుచున్నారు. రైతు సేవా కేంద్రాల కి వెళ్ళిన ప్రభుత్వం నుంచి సమాచారం అందలేదని, వ్యవసాయక సిబ్బంది చెప్పున్నారని రైతులు వాపోతున్నారు.

## తండ్రిని కాలువలో తోసిన తనయుడు



**ఈపూరు మేజర్ న్యూస్ :** మండలంలోని భద్రుపాలెం గ్రామంలో ఉన్న సాగర్ కుడి కాలువ వద్ద ఒక దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. నూజెండ్ల గ్రామానికి చెందిన గంగినేని కొండయ్య (80)ను అతని కుమారుడు గంగినేని వెంకటేశ్వర్లు (50) కుటుంబ కలహాల కారణంగా కారులో సాగర్ కాలువ వద్దకు తీసుకువెళ్లి అక్కడ కాలువలో తోసి చంపేశాడు. స్థానికులు ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేయగా వారు వెంటనే స్పందించి కొండయ్య మృతదేహాన్ని బొమ్మరాజుపల్లి వద్ద ఉన్న సాగర్ కుడి కాలువ వద్ద వెలికితీశారు. మృతదేహాన్ని ప్రస్తుతం వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు మంగళగిరి కోర్టుకు మంత్రి నారా లోకేష్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** యువగళం పాదయాత్ర సమయంలో సాక్షి పత్రిక, వైసీపీ సోషల్ మీడియాలో తనపై చేసిన దుష్ప్రచారంపై నమోదు చేసిన పరువునష్టం కేసుల్లో 31వ తేదీ శుక్రవారం ఉదయం 10.00 గం.లకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మంగళగిరి కోర్టుకు హాజరుకానున్నారు. తాను అనని మాటలను అన్నట్లుగా మార్ఫింగ్ వీడియో, తప్పుడు రాతలతో ప్రజలను పక్కదారి పట్టించిన వైసీపీ సోషల్ మీడియా, సాక్షి పత్రికపై మంత్రి నారా లోకేష్ వాంగ్మూలం ఇవ్వనున్నారు. యువగళం పాదయాత్ర కొనసాగే సమయంలో కర్నూలు జిల్లా జక్కసానిపల్లిలో 13-4-2023న నారా లోకేష్ దళితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దళితులను కించపరిచేలా మాట్లాడినట్లుగా సాక్షి దినపత్రికలో తప్పుడు వార్తను ప్రచురించారు. అదే అంశంపై వైసీపీ సోషల్ మీడియా హ్యాండిల్ , నుంచి మార్ఫింగ్ వీడియోలను కూడా పెట్టారు. తనపై చేసిన దుష్ప్రచారంపై జగతి పబ్లికేషన్స్, అప్పటి వైసీపీ సోషల్ మీడియా ఇంఛార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డిపై నారా లోకేష్ పరువునష్టం, క్రిమినల్ కేసులు దాఖలు చేశారు. ఈ రెండు కేసులకు సంబంధించి మంత్రి నారా లోకేష్ శుక్రవారం మంగళగిరి ఫస్ట్ క్లాస్ అడిషనల్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరై వాంగ్మూలం ఇవ్వనున్నారు. ఈ కేసుల్లో మంత్రి నారా లోకేష్ తరపున సీనియర్ న్యాయవాది దొద్దాల కోటేశ్వరరావు గారు హాజరవుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని
# పక్కాగ అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదేశం - రిటర్నింగ్ అధికారులతో సమీక్ష**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కృష్ణ – గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలికి సంబంధించి ఎలక్షన్ కమిషన్ వారు ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించినందున ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బంధీగా అమలు చేయాలని రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తెలిపారు. గురువారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో వెబ్ ఎక్స్ ద్వారా కృష్ణ – గుంటూరు జిల్లాలకు సంబంధించిన ఎస్పీ, బాపట్ల, పల్నాడు, యన్‌టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు డిఆర్ఓలు, సబ్ కలెక్టర్ తెనాలి, జిల్లా అధికారులు, గుంటూరు జిల్లాలోని తహశీల్దార్లు, యంపీడీఓలు మరియు మున్సిపల్ కమిషనర్లతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ వారు కృష్ణ – గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికకు సంబంధించి వివరాలను ప్రకటిస్తూ ఎన్నికల

మిగతా 3వ పేజీలో

## గాంధీ ఆశయసాధన కోసం కృషి చేద్దాం

### ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** మహాత్మగాంధీ ఆశయసాధనకు ప్రతి ఒకరు కృషి చేద్దామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టాభిపురం మెయిన్ రోడ్ లోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళ మాధవి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ.... దేశ సమగ్రతను, ఐక్యతను నిలబెట్టేందుకు తన జీవితాన్ని అర్పించారని, మహాత్మ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గళ్ళ మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటీ వరప్రసాద్, పెండ్యాల నర్సయ్య , డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు చరవాణిలో ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గుంటూరు చుట్టుగుంట సెంటర్ లో ఉన్న అన్నాక్యాంటిన్ ను సందర్శించి, అక్కడే భోజనం చేసి ఎమ్మెల్యే గళ్ళ మాధవి ప్రజలతో మాట్లాడారు.

## జర్నలిస్టు అక్రిడిటేషన్లపై త్వరలో జీవో : మంత్రి కె.పార్ధసారధి

**గుంటూరు మేజర్ న్యూస్ :** జర్నలిస్టులకు త్వరలోనే అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కె. పార్ధసారథి తెలిపారు. ఇప్పటికే జీవోపై కసరత్తు పూర్తయిందని, త్వరలోనే విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రిని ఎ.పి.యు.డబ్ల్యు.జే. ప్రతినిధి బృంద సభ్యులు కలిశారు. అక్రిడిటేషన్ల సంఖ్యను కుదించడం కోసం గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనలను తొలగించి, అర్హులైన జర్నలిస్టులందరికీ దక్కేటట్లు చూడాలని యూనియన్ నాయకులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల్లో అక్రెడిటేషన్ కమిటీ లకు గతంలో ఉన్న విచక్షణాధికారాలను పునరుద్ధరించాలని, జీవో విడుదలలో జాప్యం లేకుండా చూడాలని వారు కోరారు. ఈ సందర్భంగా మంత్రి పార్ధసారథి మాట్లాడుతూ అక్రిడిటేషన్లజీవోపై కసరత్తు పూర్తయ్యిందని, త్వరలోనే జీవో విడుదల అవుతుందన్నారు. అర్హులందరికీ మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ జి.అనితతో కూడా యూనియన్ నాయకులు భేటీ అయ్యారు. మంత్రిని కలిసిన వారిలో ఏ.పీ.యు.డబ్ల్యూ.జే. రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి .సుబ్బారావు, ఐజేయూ జాతీయ కార్యదర్శి డి.సోమ సుందర్, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.జయరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.వి. సురేష్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు జాతిపిత



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** అహింసే పరమధర్మంగా, సత్యం, న్యాయంతో భారతావనికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు జాతిపిత అని వక్తలు కొనియాడారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం గామాల్లో చూడాలని, గాంధీజీ చెప్పిన మార్గంలో నడవాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గాంధీజీ ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకుడు లోకేష్ గాంధీజీ చూపిన మార్గంలో నడిచి రాష్ట్రంలోని యువత, బడుగు, బలహీన వర్గాలకు మంచి భవిష్యత్తును అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ,ఆంధ్రప్రదేశ్ నూనెగింజల ఉత్పత్తిదారుల సహకార సంస్థ చైర్మన్ గండి బాబ్జీ, ఏపీ టైలర్స్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఆకాశపు వీవీఎల్ఎన్ స్వామి, ఎన్నారై వింగ్ రాజశేఖర్, కార్యాలయ కార్యదర్శి ఏవీ రమణ, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, టీడీపీ కార్యాలయ ఆహ్వాన కమిటి సభ్యులు పర్చూరి కృష్ణ, హాజి హసన్ బాష తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మసీ సిలబస్‌ను డిజిటలైజ్ చేయబోతున్నాం



- ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ మోంటుకుమార్ ఎం.పటేల్
- విజ్ఞాన్ ఫార్మసీలో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ కాన్ఫరెన్స్

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం రోజు రోజుకు పెరుగుతున్న ఇండస్ట్రీ అవసరాలు, టెక్నాలజీలకు అనుగుణంగా ఫార్మసీ సిలబస్‌ను డిజిటలైజ్ చేయబోతున్నామని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ప్రెసిడెంట్ డాక్టర్ మోంటుకుమార్ ఎం.పటేల్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్%-% ఏ ఫ్యూచరిస్టిక్ అప్రోచ్" అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను " నెక్స్ట్‌జెన్ ఫార్మా కనెక్ట్-2025" అనే ఇతివృత్తంతో గురువారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించిన తర్వాత ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌కు సంబంధించిన సావనీర్‌ను విడుదల చేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ మోంటుకుమార్ ఎం.పటేల్ మాట్లాడుతూ పీసీఐ ద్వారా విద్యార్థులకు, అధ్యాపకులకు సరికొత్త టెక్నాలజీలపైన ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు స్కిల్స్ పెంపొందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతి నెలా 150 మంది విద్యార్థులకు ట్రైనింగ్ అందించడానికి వీలుగా ట్రైనింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్ అనేది వైద్యరంగంలో ఒక కొత్త దిశను ప్రవేశపెడుతోందని, ఇది రోగులకు సరైన చికిత్స అందించడంతో పాటు, అనవసరమైన దుష్ప్రభావాలను తగ్గించే అవకాశం కల్పిస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు జరిగితే, ఆరోగ్య రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. జన్యు ప్రొఫైలింగ్ మరియు ఖచ్చితమైన చికిత్సల వైపు ప్రయాణిస్తున్నప్పుడు, రోగుల డేటాను రక్షించడం, సమానత్వాన్ని నిర్ధారించడం, మరియు నైతిక ప్రమాణాలను పాటించడం మన ప్రాధాన్యతగా ఉండాలన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎం.వెంకట రమణ మాట్లాడుతూ పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్ వలన జన్యుపరమైన విశ్లేషణ ద్వారా ఏ ఔషధం రోగికి అనుకూలమవుతుందో ముందుగానే అంచనా వేసి సరైన మందును అందించవచ్చునన్నారు. పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్ అనేది వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తోందన్నారు. ఈ పద్ధతిలో రోగుల జన్యుపరమైన, జీవక్రియ సంబంధిత అంశాలను విశ్లేషించి ప్రత్యేకమైన చికిత్సను అందించేందుకు శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు. జన్యుపరమైన విశ్లేషణ ఆధారంగా క్యాన్సర్ రోగులకు ప్రత్యేకంగా రూపొందించిన ఔషధాలు అందుబాటులోకి వస్తున్నాయని, దీనివల్ల సాంప్రదాయ కీమోథెరపీ వల్ల కలిగే దుష్ప్రభావాలు తగ్గిపోతాయన్నారు. అనంతరం ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ ఇన్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్‌మెంట్, ఫార్మాకో జీనోమిక్స్ అండ్ ప్రెసిషన్ థెరపాటిక్స్, నానోటెక్నాలజీ అండ్ టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్, కంప్యుటేషనల్ టూల్స్ అండ్ ఏఐ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిజైన్, ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ క్లినికల్ ట్రయల్ డిజైన్స్ ఫర్ ప్రెసిషన్ థెరపాటిక్స్, రోల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ ఇన్ టార్గెటెడ్ థెరపీ అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎస్.ఎల్.ఎన్ ప్రసాద్ రెడ్డి, ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.విల్లియం కారే, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాస బాబు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, కన్వీనర్లు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.


## ప్రజా రాజధాని నిర్మించాలి : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబురావు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** అమరావతి రాజధానిని అప్పుల రాజధానిగా కాకుండా ప్రజా రాజధానిగా నిర్మించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు అన్నారు. సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నెల్లూరులో జరుగుతున్న సందర్భంగా అమరావతి రాజధానికి చట్టబద్ధత, రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంటు, విభజన హామీలు అమలు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ గురువారం రాజధాని నిర్మాణం.. రాష్ట్ర అభివృద్ధి జాత మంగళగిరి వచ్చిన సందర్భంగా అమరజీవి నిమ్మగడ్డ రామ్మోహన్ వు విగ్రహం వద్ద సిపిఎం మంగళగిరి పట్టణ, రూరల్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొని ప్రసంగించారు. బాబురావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆంధ్రప్రదేశ్ విడిపోయి 10 సంవత్సరాల ఆరు నెలలు గడిచిన కేంద్ర ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. ఈ కాలంలో సంవత్సరానికి 150 కోట్లు చొప్పున 1500 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. గత వైయస్సార్ ప్రభుత్వం రాజధాని అమరావతిని అభివృద్ధి చేయకుండా మూడు రాజధానులు అని చెప్పి ప్రజలను మోసం చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం టిడిపి పై ఆధారపడి ఏర్పడినప్పటికీ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి గ్రాంట్ గా నిధులు కేటాయించలేదని విమర్శించారు. 30 వేల కోట్ల రూపాయలతో అప్పులతో రాజధాని నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాశం రామారావు, వై నేతాజీ, ఎం రవి, చెంగయ్య, దుర్గారావు వెంకటేశ్వర్లు, ఈమని అప్పారావు, పి కృష్ణ, జెవి రాఘవులు, పి బాలకృష్ణ, ఎం బాలాజీ, వై కమలాకర్, బి కోటేశ్వరి, వల్లూరి భారతి, ఏం చలపతిరావు, ఎం చంద్రారావు, టి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్అధ్వర్యంలో మహాత్మాగాంధీకి వర్ధంతి వేడుకలు

**దుర్గి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండలకేంద్రంలో వాసవిక్లబ్ అధ్యర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మెయిన్ బజారులోఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి బిజెపి మండల అధ్యక్షులు వెలిదండి శ్రీనివాసరావు మరియు ఆర్యవైశ్య సంఘనాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షులు కాసుల ప్రసాద్ ప్రధాన కార్యదర్శి పలుచూరి నాగేశ్వరావు ఆర్యవైశ్యసంఘంపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# జువాలజీ విభాగంలో ముగిసిన జాతీయ సదస్సు



**ఏ ఎన్ యు / పెదకాకాని, మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ టాక్షికాలజీ, ఇమ్యూనాలజీ అండ్ బయోడైవర్సిటీ అనే జాతీయ సదస్సు గురువారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పరిశోధన పత్రాలు సమర్పించిన వారికి, పోస్టర్ ప్రజెంటేషన్ చేసినవారికి ధ్రువ పత్రాలను అందజేశారు. సదస్సు ముగింపు సందర్భంగా డైరెక్టర్ ఆచార్య వి. వెంకటరత్నమ్మ మాట్లాడుతూ ఈ సదస్సులో వాతావరణ కాలుష్యం, కలుషిత వ్యర్థాలు యొక్క పరిణామాలు గురించి, వాటి నివారణ చర్యలు గురించి చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, శాస్త్ర వేత్తలు, పారిశ్రామికవేత్తలు, విద్యా వేత్తలు, పరిశోధకులు తమ విలువైన సలహాలను అందించారని పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమంలో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ మాజీ రెక్టర్ ఆచార్య ఎం. భాస్కర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే. వీరయ్య, సదస్సు కో డైరెక్టర్ ఆచార్య పి .పద్మావతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎం. జగదీష్ నాయక్, ఆచార్య కె .సుమంత్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ గోపాలరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్వారీ తిరునాళ్ల ఏర్పాట్లపై సబ్ కలెక్టర్ సమీక్ష



- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- భక్తులు ఇబ్బంది పడకుండా పకడ్బందీగా ఏర్పాట్లు

**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామం వద్ద క్వారీ లోని శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరునాళ్ళు సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని తెనాలి సబ్ కలెక్టర్ వి. సంజనా సింహా అధికారులను ఆదేశించారు. గురువారం తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిబ్రవరి 26 వ తేదీన మహా శివరాత్రి పండుగ సందర్భంగా జరిగే క్వారీ తిరునాళ్ళ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో తెనాలి సబ్ కలెక్టర్ వి. సంజనా సింహా కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ యం యల్ సీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున అందుకు సంబంధించిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తిరునాళ్ళు జరిగే విధానం, అవసరమైన ఏర్పాట్లు, భక్తుల, సందర్శకుల రాక తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరునాళ్ళు జరిగే ఫిబ్రవరి 24, 25 తేదీలలో రెండు లక్షలకు పైగా భక్తులు, ప్రజలు సందర్శిస్తారనే అంచనా వుందని, ఆలయ కార్యనిర్వహణ అధికారి రామకోటేశ్వర రావు వెల్లడించారు. తొలి రోజు పశు వుల ప్రదర్శనలు, రెండవ రోజు వాహనాల ప్రదర్శనలు, పొంగల్లు వుంటాయని తెలిపారు. చివరి రోజైన 26 వ తేది శివరాత్రి పర్వదినాన వేలాది మంది భక్తులు దర్శించుకుంటారని, మహిళా భక్తులు పొంగళ్లు పెట్టుకుంటారని తెలిపారు. తిరునాళ్ళలో ఏర్పాటు చేసే చలువ పందిళ్ళు తాటి ఆకులతో వేస్తారని , పొంగల్లు పెట్టే పందిళ్ళ వద్ద అగ్నిమాపక శకటాన్ని సిద్ధంగా వుంచాలని తెలిపారు. గొడవర్రు , నారాకోడూరు తదితర ప్రాంతాలనుండి భారీ విద్యుత్ ప్రభలు తరలి వస్తాయని అధికారులు వెల్లడిం చారు. తిరునాళ్ళ సందర్భంగా దేవా లయం వద్ద భక్తుల రద్దీ నివారణకు ఐదు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు. ఎటువంటి తొక్కిసలాట జరగ కుండా ముందస్తు జాగ్రత్త చర్యలుచేప ట్టాలని పోలీసు సూచించారు. దేవాలయం వద్ద సీసీ కెమెరాలు, లైట ింగ్ ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధి, కారులకు సూచించారు .తిరునాళ్ళ సంద ర్భంగా ఆర్టీసి ప్రత్యే కంగా 45 బస్సులు ఏర్పాటు చేస్తుందని ,ప్రతి నాలుగు నిమిషాల కొకటి చొప్పున తెనాలి-గుంటూరు నుండి బస్సులు రాక పోకలు సాగిస్తాయని తెనాలి డిపో మేనేజర్ రాజ శేఖర్ తెలిపారు. శివరాత్రి రోజున భక్తుల రద్దీ , ప్రభల కారణంగా తెనాలి నుండి క్వారీ వరకు , గుంటూరు నుండి నారాకోడూరు వరకు మాత్రమే బస్సులు నడుస్తాయని తెలిపారు. మంచి నీరు,పారిశుద్ధ్యం వంటి ఏర్పాట్లను, అప్రోచ్ రోడ్లకు జంగిల్ క్లియరెన్స్ చేయిస్తామని,మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని డివిజనల్ పంచాయితీ అధికారిణి స్వరూప రాణి తెలిపారు. పీహెచ్సీ డాక్టర్లు, సిబ్బంది, మందులతో షిఫ్ట్ ల వారీగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. తిరునాళ్ళకు ఐదు కిలో మీటర్ల దూరం పరిధిలో వున్న మద్యం షాపులను మూసి వేయడం జరుగుతుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. తిరునాళ్ళ ప్రదేశంలో దేవుని బొమ్మలు మినహా, రాజకీయ నాయకుల ఫోటోలు, ఫ్లెక్సీలు లేకుండా చూడాలని , అలాగే ప్రబలపై డీజే శబ్ద కాలుష్యాని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు వారికి సూచించారు. తిరునాళ్ళకు వచ్చే ప్రభలు తిరునాళ్ళ లో ఏర్పాటు చేసే జెయింట్ వీల్స్ సమర్ధతపై పరీక్షలు చేయించాలని సబ్ కలెక్టర్ సూచించారు. రోడ్ల వెంబడి పాట్ హోల్స్ పూడ్చాలని , భక్తులు క్వారీ గుంతల వైపు వెళ్ళకుండా బారీ కేడ్లు ఏర్పాటు చేయాలని ఆర్అండ్బి అధికారులకు సూచించారు. ఇది మొదటి సమన్వయ సమావేశం అని, రెండవ సమావేశం వచ్చే వారం క్వారీ దేవాలయం వద్ద నిర్వహించడం జరుగుతుందని సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో చేబ్రోలు తహశీల్దార్ ఏ. శ్రీనివాస వర్మ, యంపీడీఓ లలిత, విద్యుత్ శాఖ ఈఈ చిరంజీవి, ఏఈ శ్రీనివాస రావు, పశు వైద్యులు శ్రీధర్, తెనాలి దేవాదాయ శాఖ ఇన్స్పెక్షన్ శారద, గొడవర్రు, శలపాడు, వేజండ్ల, వడ్లమూడి గ్రామాల పంచాయితీ సెక్రెటరీలు, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపీ తప్పుడు ప్రచారాల్ని తిప్పికొట్టండి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో 2019 నుండి 2024 కాలం ఒక నియంత అయిన జగన్ రెడ్డి చేతిలో విధ్వంస యుగమని, తప్పుడు నిర్ణయాలు, దోపిడీ, జల్సాల దెబ్బకి ఆంధ్రప్రదేశ్ కుదేలయిపోయిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశం నిర్వహించి, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయటం లేదని చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పేర్కొంటూ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... నవరత్నాల పేరుతో మోసగాడు జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశాడని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు గారు అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేస్తూ, రాష్ట్ర ప్రజలకి వాస్తవాలు వివరించే ప్రయత్నం చేశారు. అది తట్టుకోలేని జగన్ రెడ్డి పార్టీ అతని విషపు పత్రిక ప్రజలను తప్పు దోవ పట్టించేలాగా నిస్సిగ్గుగా కథనాలు రాసిందని, జగన్ రెడ్డి అండ్ కో ప్రచారం చేస్తున్నారని గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు పేదలకు అవసరం అయిన 123 పథకాలను నిలిపి వేసి, నవరత్నాలు పేరుతో కేవలం కొన్ని పథకాలను మాత్రమే ప్రజలకు అందించి ప్రజల జీవితాలను ఛిద్రం చేశాడన్నారు. తన దోపిడితో రాష్ట్ర ఆర్ధిక పరిస్థితిని ఎంత హీన స్థితికి దిగ జార్చాడో నీతిఆయోగ్ నివేదిక స్పష్టం చేసిందని, అప్పులు చేసిన జగన్ రెడ్డి చివరకు అప్పు కూడా ఎక్కడా పుట్టని స్థితికి రాష్ట్రాన్ని తీసుకొనివచ్చారన్నారు. కేవలం ఆరు నెలల్లో మొత్తం ఆరున్నర లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చి సరికొత్త రికార్డు సృష్టించామని గళ్ళా మాధవి తెలిపారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యింది 2019 మే 30న అని, రైతు భరోసాను అమలు చేసింది 2019 అక్టోబర్ లో అని, అమ్మఒడి అమలు చేసింది 2020 జనవరిలో అని, చేదోడు అమలు చేసింది 2022 ఫిబ్రవరిలో అని, జగనన్న తోడు ఎన్నికల ముందు అమలు చేశారని ఇవన్నీ వైసిపి నేతలు గుర్తుపెట్టుకొని మా సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి మాట్లాడితే బాగుంటుంది అని, లేకపోతే ఈసారి 11 సీట్లు కూడా రావని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హెచ్చరించారు.

# ఆరోగ్యసహాయకుల ఆశలన్నీ మీపైనే 'లోకేష్' అన్నా!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కష్టాల్లో వున్నా కాపాడన్నా.. అని పిలిస్తే క్షణాల్లో పలికి మరుక్షణం ఆ కష్టాన్ని తీర్చే పెద్ద మనసున్న లోకేష్ అన్నా... ఇది రాష్ట్రంలోని వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే దాదాపు వెయ్యి మంది చిరుద్యోగులైన ఆరోగ్య సహాయకులకొచ్చిన కన్నీటి కష్టమన్నా! మెరిట్ వున్నా మమ్మల్ని అన్యాయంగా ఉద్యోగాల్లోంచి తొలగించడంతో రోడ్డున పడిపోయామన్నా... అందరి ఆరోగ్యాల కోసం అహర్నిశలు పనిచేసే ఆరోగ్యసహాయకులమైన మాకొచ్చిన కష్టాన్ని మీరే తీర్చి ఆదుకోవాలన్నా... అంటూ కన్నీరు మున్నీరవుతూ యువనాయకుడు నారా లోకేష్ను వేడుకుంటున్నారు. ఇందుకు సంబందించిన పూర్తి వివరాలను ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ గురువారం పత్రికల వారికి వివరించారు. నియామక ప్రక్రియలో లోపాలున్నాయని, వాటిని సవరించి రూల్ పొజిషన్ లో మెరిట్ విధానంలో పునర్నియామకం చేయాలని

**తీసేసిన ఉద్యోగాలు ఎప్పటికి తిరిగి ఇస్తారన్నా...**

తెలంగాణా హైకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే అమలు చేయాలని తాము కోరుతున్నామన్నారు. కోర్టు తీర్పు పేరుతో తమను ఉద్యోగాల నుంచి తొలగించి మూడు నెలలు కావస్తున్న నేటికీ పునర్నియామకం చేయకపోవడంపై ఆరోగ్య సహాయకులు తీవ్ర ఆందోళనలో వున్నారన్నారు. ఇదే ఆందోళనతో రాష్ట్రంలో ఐదుగురు బలైపోయిన విషాద విషయాన్ని ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించినా, కాలం గడుస్తుంది తప్ప ప్రయోజనం శున్యమేనని వాపోయారు.

**మమ్మల్ని ఆదుకునేది నువ్వే లోకేష్ అన్నా!**

మరింతమంది బలికాకుండా సమస్య త్వరితగతిన పరిష్కారం అయ్యేలా... కష్టాల్లో వున్నా వారిని అక్కున చేర్చుకొనే మానవతావాది, మంత్రి నారా లోకేష్ దృష్టికి విశాఖపట్నంలో ఇటీవలే తమ సమస్య తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇదే సందర్భంలో తమకు జరుగుతున్నా అన్యాయం వివరించామన్నారు. ముఖ్యంగా, 2002 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా రాత పరీక్ష రాసి ఏళ్ల తరబడి ఉద్యోగాలు చేస్తున్న వారే ఇప్పుడు ఉద్యోగాలు కోల్పోయి బాధితులుగా మారారనే సంగతి గుర్తు చేశామన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఈ ఉద్యోగాలకు 22 సంవత్సరాలుగా ఎలాంటి నోటిఫికేషన్ లేనందున అదే మెరిట్ జాబితా ఆధారంగా ఏళ్ల తరబడి పనిచేసిన అపార అనుభవం వున్నా ఆరోగ్య సహాయకులను పునర్నియమించాలని విన్నవించా మన్నారు. ఇదే విషయాన్ని ప్రభుత్వం సానుకూ లతతో ఆలోచించి వీలైనంత ఎక్కువ మందికి అవకాశం కల్పించేవిధంగా రోడ్డున పడ్డ వెయ్యి కుటుంబాలకు న్యాయం చేయాలని నారా లోకేష్ ను వేడుకుంటున్నా మన్నారు. మనది "మంచి ప్రభుత్వం" అని, తప్పకుండా న్యాయం చేస్తుందని ఆశిస్తూనే, బాధితులందరి ఆశలన్నీ లోకేష్ అన్న పైనే అని ప్రసాద్ ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగ అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నియమావళి అమలు జనవరి 29వ తేది నుండే అమలులోకి వచ్చినట్లు తెలియజేశారన్నారు. ఎన్నికల కమిషన్ వారు జారీ చేసిన షెడ్యూల్ మేరకు ఫిబ్రవరి 3 వ తేదీన నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల దాఖలుకు ఫిబ్రవరి 10వ తేది, ఫిబ్రవరి 11వ తేది నామినేషన్ల స్క్రూటీనీ, ఫిబ్రవరి 13 వ తేది నామినేషన్ల ఉప సంహరణ, ఫిబ్రవరి 27 వ తేది ఓటింగ్ నిర్వహణగా తెలిపియున్నారు. ఈ ఎన్నికలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 వరకు ఉంటుంది. ఓట్ల లెక్కింపు మార్చి 3వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టభద్రుల శాసన మండలికి జరిగే ఎన్నికలు సజావుగా చేపట్టేందుకు సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు పకడ్బంధీగా చేపట్టాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూ.చా తప్పకుండా అమలు చేయాలని రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు , సచివాలయాల్లో రాజకీయ నాయకుల చిత్ర పటాలు తొలగించాలన్నారు. రాజకీయ నాయకుల బ్యానర్లు, పోస్టర్లు వంటివి తొలగించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. అలాగే పొలిటికల్ పార్టీ లీడర్ల విగ్రహాలను కప్పి వుంచాలన్నారు. గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేందుకు జనవరి 31 వ తేది వరకు అవకాశం వుందని తెలుపుతూ ఫిబ్రవరి 10 వ తేది లోపు వాటిని పరిశీలించి సంబంధిత ఎన్నికల అధికారి డిస్పోజ్ చేయాల్సి వుందని తెలిపారు. ఎన్నికలు నిర్వహించే పోలింగ్ స్టేషన్లను పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. నిబంధనల మేరకు పోలింగ్ స్టేషన్ లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని , పోలింగ్ గదులు విశాలంగా వుండి వెళుతురు బాగా వుండేటట్లు చూడాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వివరాలు శుక్రవారం సాయంత్రం లోపు అందించాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున రాజకీయ పార్టీలతో సమావేశాలు ఏర్పాటు చేసి శుక్రవారం సాయంత్రం లోపు వివరాలు అందించాలన్నారు. ఎన్నికలు పేపర్ బ్యాలెట్ ద్వారా జరుగుతున్నందున బ్యాలెట్ బాక్సుల లభ్యత వివరాలు తెలపాలన్నారు. వారి వద్ద వున్న బ్యాలెట్ బాక్సులను మరమ్మత్తులు చేపట్టి వాటికి బాగా ఆయిలింగ్ చేసి వివరాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ షేక్. ఖాజావలి, జెడ్ పీ సిఇఓ జ్యోతి బసు, జిల్లా కో ఆపారేటివ్ అధికారి వీరాచారి, జిల్లా పంచాయితీ అధికారి నాగసాయి, డీడీ మైన్స్ శ్రీ వెంకట సాయి, డీడీ హార్టి కల్చర్ రవీంద్ర, పీడీ డ్వామా శంకర్ , సివిల్ సప్లయిస్ డిస్ట్రిక్ట్ మేనేజర్ లక్ష్మి , పశు సంవర్ధక శాఖ జె.డి నరసింహారావు, ఎస్ ఈ పంచాయితీ రాజ్ బ్రహ్మయ్య తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ పార్టీలు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

కమ్యూనిస్ట్ పార్టీ ఇండియా (మార్సిస్ట్) వై కృష్ణకాంత్, తెలుగుదేశం పార్టీ తరుపున కంచర్ల శివరామయ్య , జనసేన పార్టీ తరపున గాదే వేంకటేశ్వర రావు , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున అత్తోట జోసఫ్ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బిల్లా సునీల్ , అమ్ ఆద్ మీ పార్టీ తరపున టి. సేవా కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికకు సంబంధించి జనవరి 29 వ తేది నుండే ఎన్నికల నియమావళి అమలు అమలులోకి వచ్చినట్లు తెలియజేసారు. ఎన్నికల కమిషన్ వారు జారీ చేసిన షెడ్యూల్ మేరకు ఫిబ్రవరి 3 వ తేదీన నోటిఫికేషన్ జారీ , నామినేషన్ల దాఖలుకు ఫిబ్రవరి 10 వ తేది , ఫిబ్రవరి 11 వ తేది నామినేషన్ల పరిశీలన , ఫిబ్రవరి 13 వ తేది నామినేషన్ల ఉప సంహరణ , ఫిబ్రవరి 27 వ తేది ఓటింగ్ జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపు మార్చి 3 వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్చి 8 నాటికి ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. ఉమ్మడి కృష్ణ - గుంటూరు జిల్లాలకు సంబంధించి ఈ నెల 29 నాటికి 2,06,225 మంది పురుషులు, 1,40,344 మంది మహిళాలు , 45 మంది ట్రాన్స్ జెండర్స్ మొత్తం 3,46,614 మంది నమోదు అయ్యారని , 416 పోలింగ్ స్టేషన్లు గుర్తించడం జరిగిందన్నారు. గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేందుకు జనవరి 31 వ తేది వరకు అవకాశం వుందన్నారు. ఫిబ్రవరి 10 వ తేది లోపు వాటిని పరిశీలించి సంబంధిత ఎన్నికల అధికారి డిస్పోజ్ చేయాల్సి వుందని తెలిపారు.ఎన్నికల కమిషన్ సూచించిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూ.చా తప్పకుండా అమలు చేయాలని రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. రాజకీయ నాయకుల బ్యానర్లు, పోస్టర్లు వంటివి తొలగించారన్నారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలలో ప్రకటనలకు, మైక్ అనౌన్స్మెంట్ కంటెంట్లకు అనుమతులు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసిఎంసి) ద్వారా తీసుకోవాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్కాడ్ లను, చెక్ పోస్టులను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. పబ్లిక్ స్థలాల్లో సమావేశాలు, ర్యాలీ లు ఏర్పాటు చేసుకోవడానికి ఆర్ఓ వద్ద అనుమతి తీసుకోవాలన్నారు. విద్యా సంస్థల వద్ద ఎటువంటి ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనాలు చేయరాదని, ఎన్నికల అంశాలకు ముడిపడివున్న అధికారిక పర్యటనలు , నూతన పథకాల అమలు వంటి ఓటర్లను ప్రలోభపరచే ప్రకటనలు చేయరాదన్నారు. ఎన్నికలు స్వేచ్ఛయుత వాతవారణంలో సజావుగా కొనసాగేలా జిల్లా యంత్రాంగానికి రాజకీయపార్టీలు పూర్తి సహకారం అందించాలన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి కుమారి, జియంసీ అదనపు కమిషనర్ ఓబులేశు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడను ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి కె. లక్ష్మీనారాయణ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల గణేష్ పురం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన నూతన ప్రహరీ గోడను మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ లలితానంద ప్రసాద్, ఉపాధ్యాయులతో కలిసి గురువారం ప్రారంభించారు .బి లలితానంద ప్రసాద్ కుటుంబ సభ్యుల. వితరణతో ప్రహరీ గోడను నిర్మించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బి సుదీప్తి ,మహాలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీ లక్ష్మి, రాజేశ్వరి, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణ వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల గ్రామంలోని దుగ్గిరాలయార్డ్ సమీపంలో వున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం గోదా రంగనాథ స్వామి కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. కళ్యాణ వేడుకల్లో గ్రామానికి చెందిన 35 మంది దంపతులు కళ్యాణం లో పాల్గొన్నారు. కళ్యాణాన్ని తిలకించేందుకు మండల పరిధిలోని గ్రామాల నుండి మహిళలు, భక్తులు, దంపతులు పెద్ద ఎత్తున తరలివచ్చి కళ్యాణ వేడుకల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం అన్నసంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం తరపున కోనేరు మల్లి బాబు, చుండూరు ఉమామహేశ్వరరావు , కంభంపాటి క్రాంతి కుమార్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం




**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ షేక్ జబీన్ అధ్యక్షతన జరిగింది .సమావేశమునకు ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య. పరిపాలన అధికారి వి చంద్రమోహన్ హాజరుకాగా మండలంలోని ఎంపిటిసిలు సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు . ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ వచ్చినందున సాధారణ సర్వసభ్య సమావేశంలో ఏ టువంటి శాఖలకు సంబంధించిన సమీక్షలు జరపలేదు. అత్యవసరమైనటువంటి వైద్యం ,పారిశుధ్యం , త్రాగునీరు సమస్యలపై చర్చించారు. సమావేశంలో ఎంపీటీసీలు సర్పంచులు ఎంఈఓ. కే లక్ష్మీనారాయణ.ఏమని పిహెచ్సి డాక్టర్ శ్రీవల్లి మండల అగ్రికల్చర్ అధికారి పి. శిరీష వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్లను ఉపసంహరించుకున్న ముగ్గురు కార్పొరేటర్లు





**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ స్థాయి సంఘ (స్టాండింగ్ కమిటీ) ఫిబ్రవరి 3వ తేదీన జరగనున్నఎన్నికల్లో 12 మంది అభ్యర్థులు తుది పోటీలో ఉన్నారని, నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజైన గురువారం ముగ్గురు కార్పొరేటర్లు తమ నామినేషన్లను ఉపసంహరణ చేసుకున్నారని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, స్టాండింగ్ కమిటి ఎన్నికల అధికారి చల్లా ఓబులేసు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు 17 మంది కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారన్నారు. వారిలో పఠాన్ రిహాన (57), తేలుకుట్ల హనుమాయమ్మ (19)లు బుధవారం తమ నామినేషన్లను ఉపసంహరణ చేసుకున్నారని, గురు వారం పోతురాజు సమత(6), అచ్చాల వెంకటరెడ్డి (30), షేక్ రోషన్ (29)లు తమ నామినేషన్లను ఉప సంహరణ చేసుకున్నారన్నారు. ఉపసంహరణల అనంతరం తుది పోటీల్లో అడకా పద్మావతి, అంజలి మర్రి, ఈరంటి వర ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, గోపి శ్రీనివాస్, దాసరి లక్ష్మీదుర్గ, దూపాటి వంశీబాబు, నూకవరపు బాలాజీ, ముప్పవరపు భారతి, యాట్ల రవి కుమార్, రాజలత బూసి, షేక్ మీరావలి లు 12 మంది కార్పొరేటర్లు ఉన్నారన్నారు. ఫిబ్రవరి 3వ తేదీ ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికలు జరుగుతాయని, అనంతరం ఓట్ల లెక్కింపు కూడా అదే రోజు జరుగుతుందని తెలిపారు.

## ఆస్తి, నీటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని వార్డ్ ల వారీగా అండర్, అన్ అసెస్మెంట్ ల క్షేత్ర స్థాయి సర్వే చేపట్టాలని, అలాగే ఆస్తి, నీటి పన్నుల వసూళ్లపై రెవెన్యూ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం కమిషనర్ నల్లచెరువు, నంబూరి సుభాని కాలనీ, శివరామ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆస్తి పన్ను వసూళ్లు, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనులకు పన్నుల వసూళ్లు కీలకమని, నూరు శాతం పన్నుల వసూళ్లకు వార్డ్ సచివాలయాల వారీగా అడ్మిన్ కార్యదర్శులు యాక్షన్ ప్లాన్ సిద్దం చేసుకోవాలని ఆదేశించారు. అండర్, అన్ అసెస్మెంట్ల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ అధికారులు తమ పరిధిలో ర్యాండమ్ గా ఆస్తి పన్నులను తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్లానింగ్ కార్యదర్శులను, నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ, డ్రైన్ల శుభ్రం చేయాలని శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. పర్యటనలో కార్పొరేటర్ అడకా పద్మావతి, డిఈఈ మధుబాబు, రెవెన్యూ అధికారి మదన్ గోపాల్, ఆర్ఐలు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైసీపీలో గుంటూరు జిల్లా కీలక పదవుల భర్తీ

### వివిధ హెూదాల్లో మంగళగిరి నియోజకవర్గానికి చెందిన ఏడుగురు నియామకం

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గంలో పలువురికి జిల్లా పదవులు కేటాయించింది. గురువారం మంగళగిరి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుడు హనుమంత రావు లు పదవులను వెల్లడించారు.



మంగళగిరి మాజీ ఎంపీపీ పచ్చల రత్నకుమారి (జిల్లా ఉపాధ్యక్షురాలు), ఈదులుమూడి డేవిడ్ రాజు (జిల్లా ప్రధాన కార్యదర్శి), దామర్ల కుబేర స్వామి (జిల్లా ఆర్గనైజర్ కార్యదర్శి), సింకా గంగాధర్ రావు (జిల్లా ఆర్గనైజర్ కార్యదర్శి), మల్లవరపు సుధారాణి (జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి), మహమ్మద్ బాజీ షాహిద్ (జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి), కసినేడి బాజీ గంగాధర్ (నియోజవర్గ అధికార ప్రతినిధి)గా జిల్లా పార్టీ నియమించిందని తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా టీమ్ కృషి చేయాలని సమయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు అన్నారు.

## మోడల్ విలేజ్ గ్రామాలలో సంపద తయారీ కేంద్రాలు పరిశీలన



**నూజెండ్ల మేజర్ న్యూస్:-**

మండలంలో మోడల్ విలేజ్ గ్రామాలైన జంగాలపల్లి తలార్లపల్లి గ్రామాలలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను గురువారం ఈవోపీఆర్డి షేక్ రబ్బాని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపద తయారీ కేంద్రాల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం పెంపొందించేందుకు కంప చెట్లను తొలగించి మంచినీడనిచ్చే చెట్లను నాటాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. ఎక్కడైనా క్లాప్ మిత్రాలు ఖాళీలు ఉన్నచోట క్లాప్ మిత్రాలను ఏర్పాటుచేసి గ్రామాలలో ఇంటి నుంచి సంపద తయారీ కేంద్రాలకు చెత్తను తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తిరునాళ్ళు ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ చర్యలు

**తెనాలి, మేజర్ న్యూస్**

చేబ్రోలు మండలపరిధిలోని క్వారీలో ఉన్న శ్రీ బాల కోటే శ్వరస్వామి తిరునాళ్ళు ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని తెనాలి సబ్ కలెక్టర్ వి సంజనా సిన్హా అధికారులను ఆదేశించారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని జరిగు జారీ తిరుమలపై స్థానిక సబ్ కలెక్టర్ కార్యాల యంలో గురువారం సంబంధిత అధికారులతో ఆమె గురు వారం సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరునాళ్ల జరిగే విధానం, అందుకు అవసరమైన ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. వచ్చే నెల 24, 25 తేదీల్లో జరుగు తిరునాళ్లకు సుమారు రెండు లక్షలకు పైగా భక్తులు వస్తారని ఆలయ కార్యనిర్వహణాధికారి రామకోటేశ్వరరావు తెలిపారు. రెండవ రోజు శివరాత్రి పర్వదినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో సందర్శిస్తారని చెప్పారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఐదు క్యూ లైన్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గొడవర్రు, నారాకోడూరు తదితర గ్రామాల నుండి భారీ ప్రభలు వస్తాయని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే విద్యుత్, అగ్నిమాపక సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. దేవాలయం వద్ద సీసీ కెమెరాలు, లైటింగ్ ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఎటువంటి తోపులాట, తొక్కిసలాట వంటి ఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తుల ప్రయాణ నిమిత్తం ఆర్టీసీ అధికారులు బస్ సర్వీసులను తగిన సంఖ్యలో నడపాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తిరునాళ్ల జరిగే ప్రదేశంలో దేవుళ్ల బొమ్మలు మినహా రాజకీయనాయకుల ఫ్లెక్సీలు, ఫోటోలు లేకుండా చూడాలని కోరారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. తిరునాళ్లపై వచ్చే వారంలో మరో సమీక్ష నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో విద్యుత్ శాఖ ఈ ఈ వి చిరంజీవి, చేబ్రోలు మండల తహశీల్దార్ శ్రీనివాస వర్మ, ఎంపీడీవో లలిత, విద్యుత్ శాఖ ఏ ఈ శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ అధికారులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.



# మార్చురీలో గుర్తు తెలియని మృతదేహం

## గుర్తు పట్టిన వారు నల్లపాడు పోలీసులు సంప్రదించండి

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:**



నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని NH-16 హైవే పక్కన గల శరత్ చంద్ర కోల్డ్ స్టోరేజ్ వద్ద గుర్తు తెలియని మృత దేహం కనుగొన్నట్లు ఎస్ఐ జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు నల్లపాడు ఎస్ ఐ జనార్ధన్ మృత దేహాన్ని పరిశీలించి మృతుడి ఆచూకీ కోసం చుట్టుపక్కల వారిని విచారించి ఆచూకీ తెలియక పోవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యాధికారులు ధ్రువీకరించిన మేరకు మృత దేహాన్ని మార్చురీలో ఉంచినట్లు ఎస్సై జనార్ధన్ తెలిపారు. సుమారు (40) సంవత్సరాలు కలిగిన ఊరు పేరు చిరునామా తెలియని వ్యక్తి మరణించినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మృత దేహము గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి నందు భద్రపరిచామని, సదరు మృతుడి ఆచూకీ గురించి సమాచారం తెలిసిన వెంటనే నల్లపాడు పోలీసు వారికి సమాచారం తెలిపి తీసుకువెళ్లవచ్చని ఎస్ ఐ జనార్ధన్ చెప్పారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఫోన్ నెంబర్ : 8688831376, 868831606నంబర్లకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# బ్యాంకు సేవలను రైతాంగ ంవినియోగించుకోవాలి

దుగ్గిరాల ,మేజర్ న్యూస్




కోస్టల్ ఏరియా బ్యాంకు పలు సేవల నుఅందిస్తుందని రైతులు బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని బ్యాంకు ఎండి, సిఈఓ బి వేణుగోపాల్ రెడ్డి అన్నారు .గురువారం దుగ్గిరాల గ్రామంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో బ్యాంక్ తెనాలి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు .రైతులకు అండగా నిలిచేందుకు బ్యాంకు పలు సేవలను అందజేస్తుందని రైతులు ఈ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ప్రజలకు ,రైతులకు మేలు చేసేలా బ్యాంకు తన సేవలను విస్తరిస్తుందని బ్యాంకు ఎండి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బ్యాంక్ ఇటీవల 25 సంవత్సరాల సంబరాలను ఖాతాదారుల సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. కోస్టల్ బ్యాంక్ అందిస్తున్న సేవలు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని సద్విని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ జి. శరత్ బాబు, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ జిఎండి చంద్రశేఖర్, ఏపీ ఎన్ ఈ ఆర్ ఎల్ ఆర్ ఎం అరుణ్ కుమార్ ,దర్గా, మార్కెట్ యార్డ్ సెక్రటరీ ఎన్ .శ్రీనివాసరావు ,గుంటూరు జిల్లా ఆర్ఎం జే .హరిప్రసాద్ ,తెనాలి బ్యాంక్ మేనేజర్ సిహెచ్. నాగరాజు పలువురు అధికారులు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహనా ర్యాలీ

**మంగళగిరి, మేజర్ న్యూస్:**




నగరంలోని ఇందిరానగర్ యూపీహెచ్ సీలో మహాత్మాగాంధీ వర్ధంతి సంద ర్భంగా జాతీయ కుష్టు నివారణ దినోత్స వాన్ని పురస్కరించుకొని గురువారం యూపీహెచ్ సీ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహనార్యాలీ నిర్వహిం చారు. కుష్టు వ్యాధిపై అవగాహన పెంచడానికి ప్రతి ఏడాది జనవరి చివరి ఆదివారం ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవం జరుపుకుంటామని, మనదేశంలో జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి రోజున జాతీయ కుష్టు నివారణ దినోత్సవాన్ని జరుపు కుంటామన్నారు. ప్రస్తుతం ఈనెల 20 నుండి ఫిబ్రవరి రెండవ తేదీ వరకు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వచ్చి సర్వే నిర్వహిస్తున్నా రని, ప్రజలు వారికి సహకరించాలన్నారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, కను రెప్పలు మూతపడకపోవడం, అరచేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పో వడం, చేతుల నుండి వస్తువులు, కాళ్ల నుండి చెప్పులు జారిపోవడం తదితర లక్షణాలు ఉంటే పరీక్షలు చేయించుకోవాలన్నారు.కుష్టు వ్యాధిపై భయపడాల్సిన అవసరం లేదని, వ్యాధి లక్షణాలను తొలి దశలోనే గుర్తించి మందులు వాడినట్లయితే, అంగవైకల్యం నుండి బయటపడవచ్చున్నారు.ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డెర్మటాలజీ హెచ్ఓడీ డాక్టర్ హరిత, లెప్రసీ డీపీఎమ్ఓ జోసెఫ్, ఎయిమ్స్ సీఎఫ్ఎం డిపార్ట్మెంట్ వైద్యులు డాక్టర్ సోహమ్, డాక్టర్ ఉత్కర్ష తివారీ, జేఆర్ సీఎఫ్ఎం డిపార్ట్మెంట్ వైద్యులు డాక్టర్ హాసిని, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలుకూరు గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం

**బొల్లాపల్లి మేజర్ న్యూస్:**





పాడి రైతులు అందరూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని పశు సంపద అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అన్నారు. మండలంలోని పలుకూరు గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాస మూర్తి పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుపోషకుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించేందుకు గోకులం, బహు వార్షిక పశుగ్రాస క్షేత్రాలు, పశు బీమా, పెట్టుబడి రాయితీపై సరఫరా, పశుకిసాన్ క్రెడిట్ కార్డులు, సంచార పశుఆరోగ్య సేవా వాహనాలు, లింగ నిర్ధారిత వీర్యం, పిండ మార్పిడి పరిజ్ఞానం వంటి పథకాలను అమలు చేయటం జరుగుతోం దన్నారు.గ్రామ స్థాయి పశు వైద్య సిబ్బంది ద్వారా ఇప్పటికే పశు పోషకులు, పాడిరైతులకు తెలియజేశారని అన్నారు. పాడి రైతులందరూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలద్వారా తమ పశు వులకు తగిన వైద్య సేవలు పొందవలసిందిగా కోరుతున్నామన్నారు. పశువులలో జలగ వ్యాధినివారణ మందులు వాడకం ద్వారా పాల దిగుబడి పెంపొందే అవకాశాలు ఉన్నాయన్నారు. లేగ దూడలలో ఏలిక పాముల నివారణ ద్వారా మరణాలు అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వేల్పురి వెంకటకృష్ణ పాడి రైతులు గ్రామస్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

### గాంధీజీ కలల సాకారానికి పవన్ కళ్యాణ్ కృషి : ఆళ్ళ హరి



జాతిపిత మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం, పరి శుభ్ర భారత్, పారదర్శక, జవాబుదారీ పాలన, అవినీతిరహిత సమాజ స్థాపనల సాకారానికై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిరంతరం శ్రమిస్తున్నారని గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మహాత్మాగాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా జనసైనికులతో కలిసి హిమని సెంటర్లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించ్చారు. కార్యక్రమంలో రెల్లి రాష్ట్ర నేత సోమి ఉదయ్ కుమార్, జనసేన నాయకులు మెహబుబ్ బాషా, బందెల నవీన్, రాతంశెట్టి జగన్, దళవాయి కిషోర్, కోలా అంజి, నందూరి స్వామి, ఆర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గిరాలలో..



భారత జాతిపిత అహింస మార్గంలో స్వాతంత్ర సంగ్రామాన్ని నడిపించిన యోధుడు మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను దుగ్గిరాల గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు..కే.సం నేని శ్రీ అనిత, వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల. లువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కే. సం నేని వాసు బాబు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ జి.అనిల్ ఎద్దు శివమణి ఇత్తడి చంటి, స్త్రీశక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### సత్తెనపల్లిరూరల్‌లో..



మహాత్మాగాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకొని కార్యాలయం లోనూ, పట్టణంలోని పలు ప్రాంతాల్లోనూ గాంధీజి విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలోని గాంధీ బొమ్మల సెంటర్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



వైయస్సార్ సిపి నియోజకవర్గ సమన్వయకర్త డా. గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి అన్నారు. గాంధీ గురువారం 77వ జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో ఆయన గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్‌లు నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, సమన్వయకర్త పడాల శివారెడ్డి, నాయకులు పక్కాల సూరిబాబు, బాసు లింగారెడ్డి, ఆయా మండల పార్టీల అధ్యక్షులు, వైఎస్‌ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్, పిసిసి కార్యదర్శి మాదం శెట్టి వేదాద్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ బాషా,కొత్త లక్ష్మయ్య మంగళపూర్ శంకర్,కోట ఆనంద్ సిద్దెల మోహన్రావు జిల్లెల్ల పాలరాజు, కే రత్తయ్య షేక్ సుభాని, పోతల సంగీతరావు, కోటపాటి సాంబశివరావు, మీసాల శంకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

### అభ్యుదయ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో...

మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక గాంధీబొమ్మలు దగ్గర గాంధీ మహాత్ముడికి అభ్యుదయ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సంస్థఅధ్యక్షులు మాడా మల్లికార్జునరావు, పిల్లుట్ల ఆంజనేయులు, కూనాగు బుజ్జి, కొత్తూరు విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

### వాసవి మణికంఠ క్లబ్ ఆధ్వర్యంలో..

వాసవి మణికంఠ క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సబ్ జైలు, గాంధీ బొమ్మల సెంటర్లో ఉన్న స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 21వ వార్డులోని మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద ఆర్యవైశ్య మహిళలు, వాసవి మణికంఠ క్లబ్ సభ్యులు కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలోవాసవి క్లబ్ జోన్ చైర్మన్ వనమా నాగేశ్వరరావు, మణికంఠ క్లబ్ అధ్యక్షులు కొప్పు రావు కాశీ వెంకట సుబ్బారావు, వార్డ్ మహిళలు పాల్గొనడం జరిగింది.

### మాచర్ల మున్సిపాలిటీలో..



పల్నాడు జిల్లా, మాచర్ల పురపాలక సంఘ పరిధిలో జాతి పితా మహాత్మ గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మునిసిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వతంత్ర సమరయోధుడు గాంధీ సేవలు మరువలేనివని, అదేవిధంగా నేటి స్వేచ్ఛ.. నాడు వారు చేసిన కృషి ఫలితమే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ డి వేణు బాబు, మునిసిపల్ మేనేజర్ సి వెంగయ్య, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### పిడుగురాళ్లలో..




పిడుగురాళ్ళలో ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి. జాతిపిత మహాత్మాగాంధీజీ చూపిన శాంతి మార్గంలో అందరూ నడవాలని పల్నాడు హాస్పిటల్స్ అధినేత, చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ పట్టణ వైఎస్సార్ సీపీ, మహాత్మా గాంధీ కాంస్య విగ్రహ కమిటీ పిడుగురాళ్ళ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉదయం పిడుగురాళ్ళ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్నాడు హాస్పిటల్స్ అధినేత, చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మహాత్మా గాంధీ కాంస్య విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు చింతా వెంకట రామారావు, గాంధీజీ కాంస్య విగ్రహ కమిటీ అధ్యక్షులు జూలకంటి శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్ పసుపులేటి ఆనంద్, పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి ఆలేటి కనకయ్య, ఆర్యవైశ్య నాయకులు కోటా బుచ్చిబాబు, గోపవరపు హనుమంతరావు, కండె లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ పంతంగి అమర్ తదితరులు పాల్గొన్నారు.

### పిడుగురాళ్ల సంజీవరెడ్డి పట్టణ ఆరోగ్య కేంద్రంలో



పట్టణంలోని జనపాడు రోడ్డులో గల సంజీవరెడ్డి పట్టణ ఆరోగ్య కేంద్రంలో గురువారం గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లెప్రసి డిపార్ట్మెంట్ అధికారి గుప్తా , ఆసుపత్రి వైద్యులు అమరేశ్వరరెడ్డి ,ఇతర సిబ్బంది గాంధీ వర్ధంతి వేడుకలో పాల్గొన్నారు . ఆసుపత్రి ఆవరణలో గాంధీజీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఆయనకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గుప్తా మాట్లా డుతూ గాంధీ ఆశయాలను ప్రజలందరూ అనుసరించి నడుచు కోవాలన్నారు. ఆయన ఆశయాల ఆచరణలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్పర్శ కార్యక్రమం ద్వారా 15 రోజులు ఆయా ఆసుపత్రుల పరిధిలో వున్న ప్రజలకు చర్మ సంభందిత వ్యాధుల గుర్తింపు కర్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు.

### శాంతి మార్గం నడుద్దాం : జిల్లా అధ్యక్షులు చిలక విజయ్ కుమార్



జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన శాంతి మార్గంలో అందరూ నడవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే లింగం శెట్టి ఈశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి లు మహాత్మా గాంధీ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టిశ్వర రావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సేవలను కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ దేశ సమగ్రతను ఐక్యతను కాపాడేందుకు తన జీవితాన్ని అర్పించారన్నారు. ఏపీసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం పాల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యాలయ ఇంచార్జ్ బిల్లా సునీల్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆఫీస్ ఇంచార్జ్ బిల్లా సునీల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోడేటి సందీప్, చెక్క చంద్ర పాల్, డాక్టర్ రాచకొండ జాన్ బాబు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### తెనాలి గాంధీ ఆశ్రమంలోని



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక గాంధీ ఆశ్రమంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కాళిదాసు వెంకటేశ్వరరావు కుమారుడు అజయ్ పృథ్వీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్ అందచేశారు. కార్యక్రమంలో నాయకులు కాళిదాసు వెంకటేశ్వరరావు, కఠారి హరీష్, కౌన్సిలర్ అన్నం పిన్నారావు, నల్లగొర్ల నాగేశ్వరరావు, అక్కిరాజు కిరణ్, కుర్రా శ్రీను పలువురు నాయకులు పాల్గొన్నారు.

### మాచవరం పిన్నెల్లిలో ..



దేశ స్వతంత్రం కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని పల్నాడు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధికార ప్రతినిధి దేవర పల్లి వెంకట దుర్గా హరదీప్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో గురువారం రాత్రి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద గలమహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దేవరపల్లి నాగ కోటేశ్వరరావు తెల్లాకుల యేసు బొడ్డు సత్యనారాయణ బండి గణేష్, పిన్నెల్లి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీనుని పరామర్శించిన జనసేన నాయకులు



వినుకొండ మేజర్ న్యూస్:– మండలంలోని నడిగడ్డ గ్రామని చెందిన పోగుల శ్రీనుకీ చాతి నొప్పితో అస్వస్థ గురై అయ్యి జయ వెంకటద్రి హాస్పిటల్ లో జాయిన్ అయ్యారు ఈ విషయం తెలుసుకున్న విను కొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ అతను ఆరోగ్య పరిస్థితి గురించి హాస్పటల్ యాజమాన్యంతో మాట్లాడారు వారితో పాటు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎం జిల్లా అధ్యక్షునిగా చక్రి



పెదకాకాని మేజర్ న్యూస్:– ఏఐఎం జిల్లా అధ్యక్షునిగా పెదకాకానికి చెందిన చక్రి బండ్లమూడి నియమితులయ్యారు. ఈ సందర్భంగా చక్రి మాట్లాడుతూ అంబేద్కర్ ఇండియా మిషన్ సంస్థ ఆశయాల సాధనకు తోడ్పాటును అందిస్తామని తెలిపారు. కన్వీనర్ గా పుల్లగూర బిక్షాలు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ గా కానుపర్తి బాలు, ప్రకాశం( ఒంగోలు)జిల్లా అధ్యక్షునిగా కె ఏ.రాజు, కన్వీనర్ గా పులి అంకయ్య, పల్నాడు జిల్లా అధ్యక్షునిగా పాసిన్ శ్యాం, కన్వీనర్ గా జెర్రిపోతుల సురేష్ బాబులను నియమితులయ్యారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం



గుంటూరు, మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించిన లైన్స్ క్లబ్ వారి సేవలు ఎంతో అభినందనీయమని ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి. ఖాసిం అన్నారు. చౌత్ర సెంటర్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజుల నుంచి ఐదువేల రూపాయలు వ్యయంతో 10వ తరగతి విద్యార్థులకు గుంటూరు లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ వీర ప్రకాష్ వారి సహకారంతో అల్పాహారం అందించడం ఎంతో హర్షనీయమని, సేవా సంస్థల సహకారం ప్రభుత్వ పాఠశాలకు అందించటం ఎంతో అభినందనీయమని అన్నారు. గుంటూరు లయన్స్ క్లబ్ పట్టాభిపురం అధ్యక్షులు డాక్టర్ రాజేష్ రోషన్ మాట్లాడుతూ సేవా సంస్థలు పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని అందులో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. గుంటూరు లయన్స్ క్లబ్ పి.ఆర్.ఓ వెంకట నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఎల్లప్పుడు అండదండగా ఉంటుందని అన్నారు. దాతలకు ప్రధానోపాధ్యాయులు .ఎం డి. ఖాసిం కృతజ్ఞతలు తెలియజేశారు.

## పశు ఆరోగ్య శిబిరం



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశు ఆరోగ్య శిభిరం బ్రాహ్మణ పల్లి పశువైద్యశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గేదెలకు, దూడలకు, గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను త్రాగించారు. ఈ కార్యక్రమంలో తిరుగకట్టు పశువులకు, ఎదకురాని పశువులకు గర్భకోశ పరిక్షలు చేసి వాటికి తగ్గా మందులను పంపిణీ చేయటం రిగినది. ఈ కార్యక్రమంలో హాజరు అయిన రైతులకు మినీ గోకులం షెడ్డులు, ఉపాధి హామి పథకం ద్వార పశు గ్రాసాల సాగు, వాటికి ఇచ్చే ప్రోత్సాహకాలు, పశు కిసాన్ క్రెడిట్ కార్డుల గురించి పసు వైద్య అధికారి డా"వి శ్రీనివాసరెడ్డి అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంల పశువైద్య అధికారితో పాటు బ్రాహ్మణపల్లి, గుత్తికొండ వెటర్నరి డిసైన్సరాలకు సంబంధించిన సిబ్బంది పి అన్నారావు, యస్ ఉదయ్ కుమార్, పి రమేష్, యస్ గాయిత్రి, ఫేక్ అల్లాబి, షేక్ రేష్మ , షేక్ అమీనా కౌశల్, యన్ లిఖిత, పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారం 75 మంది రైతులు లబ్ధి పొందారు.

# ట్రాఫిక్ నిబంధనలు అందరూ పాటించాలి

## ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:**

నగరంలో ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా వాహనదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అశోక్ కుమార్ తెలిపారు. గుంటూరులోని జిన్నా టవర్ సెంటర్ లో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహందారులపై గురువారం కేసులు నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహందారు లందరూ తప్పనిసరిగా లైసెన్సు, హెల్మెట్ కలిగి ఉండాలని సూచించారు. నగరంలో జిన్నా టవర్ సెంటర్ తో పాటు , కొత్తపేట పొన్నూరు రోడ్డు బస్టాండ్ సెంటర్లలో ట్రాఫిక్ నియంత్రణ కష్టతరంగా మారుతుందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా గతంలో వర్తక వ్యాపార సంస్థల ప్రతినిధుల అందరికీ ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఇప్పటి ముబ్బడిగా పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా స్పెషల్ డ్రైవ్ నిర్వహించమన్నారు. నిబంధనలు పాటించని వాహనదారులందరిపై కేసులు నమోదు చేశామన్నారు. వాహనదారులు తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ట్రాఫిక్ నియంత్రణ అంశంలో వ్యాపార వర్తక సంస్థల ప్రతినిధులు , హాస్పిటల్స్, షాపింగ్ మాల్స్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి నిలపాలని కోరారు. మార్చి 1 తేదీ నుండి డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వాహనాలు నడిపినట్లయితే అట్టివారిపై భారీ జరిమానా ఉంటుందని ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ హెచ్చరించారు.

## రోడ్డుప్రమాదంలో గాయపడ్డ యువతి మృతి



**తెనాలి, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ఒక యువతి మృతి చెందగా మరో యువతి గాయపడిన సంఘటన అంగల కుదురు వద్ద చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి తెనాలి – గుంటూరు ప్రధాన రహదారిలో అంగలకుదురు – సంగం జాగర్లమూడి గ్రామాల మధ్య సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. తెనాలికి చెందిన ఇద్దరు యువతులు గుంటూరులో ఉద్యోగ బాధ్యతలు పూర్తి చేసుకుని స్కూటీపై వస్తుండగా ఎదురుగా పల్సర్ బైక్పై వస్తున్న వ్యక్తి ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఇద్దరు యువతులు తీవ్రంగా గాయపడగా మల్లెపాడుకు చెందిన చిలువూరు మాలతి చికిత్స పొందుతు బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది. మరో యువతి నాజరుపేటకు చెందిన దంతాల రమ్య తలతో పాటు కంటికి తీవ్ర గాయమై గుంటూరులో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఐసియులో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్ వారిని పరామర్శించారు. ఉదయం గుంటూరులో చికిత్స పొందుతున్న రమ్యను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం తెనాలి మల్లెపాడులో మృతురాలు మాలతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరపున అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని మంత్రి మనోహర్ సూచించారు.

## వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను అందించేందుకు తీసుకున్న నిర్ణయం హర్షణీయం



**గుంటూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను అందించేందుకు తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో ఇటువంటి వాట్సాప్ పరిపాలన విధానం చేపట్టటం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తగ్గుతుంది అన్నారు. తొలి విడత దేవాదాయ ఇంధన ఏపీఎస్ఆర్టీసీ రెవెన్యూ మున్సిపల్ తదితర శాఖలలో ఈ సేవలు ప్రారంభమయ్యాన్ని వెల్లడించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మహిళలతో హెల్మెట్ అవగాహన ర్యాలీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా తెనాలిలో మహిళలతో హెల్మెట్ అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. స్థానిక టూ టౌన్ సర్కిల్ కార్యాలయం వద్ద నుండి సాయంత్రం చేపట్టిన బైక్ ర్యాలీని త్రీ టౌన్ సిఐ ఎస్ రమేష్ బాబు టూ టౌన్ సిఐ రాములు నాయక్, రూరల్ ఎస్ఐ ప్రతాప్ కుమార్తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ మహిళలతో పాటు మహిళా పోలీస్ సిబ్బంది హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. టూ టౌన్ స్టేషన్ నుండి ప్రారంభమైన ర్యాలీ రజక చెరువు, గాంధీచౌక్, కొత్తపేట, చినరావూరు పార్క్, బోసురోడ్డు, వహాబ్ చౌక్, రైల్వేస్టేషన్ మీదుగా సాగింది. టూ టౌన్ సిఐ రాములు నాయక్ కూడా బైక్పై హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు. అనుకోని విధంగా రోడ్డు ప్రమాదాలు జరిగితే హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం ఉండదన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే మహిళలు, పిల్లలు కూడా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు.

## రాజకీయ బ్యానర్లను తొలగించమని ఆదేశించిన మున్సిపల్ కమిషనర్



**వినుకొండ మేజర్ న్యూస్**

బుధవారం 29 తారీకు నుండి కృష్ణ – గుంటూరు గ్రాడ్యుయేట్స్ ఎలక్షన్ కు సంబంధించిన ఎన్నికల కోడ్ అమలు లోనికి వచ్చినందున సందర్భంగా వినుకొండ పట్టణం లోని రాజకీయ నాయకుల విగ్రహం లకు ముసుగులు వేయుట మరియు రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు బ్యానర్ వగైరాలు తొలగించుట జరిగినదని సహాయ ఎన్నికల అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ యం. సుభాష్ చంద్రబోస్ తెలియజేసిన్నారు.

## ఉమ్మడి గుంటూరు - కృష్ణ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

**వినుకొండ మేజర్ న్యూస్**

ఎన్నికల కోడ్ నియమాలను అందరూ పాటించాలి...తహసీల్దార్ సురేష్ ఉమ్మడి గుంటూరు – కృష్ణ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయినట్లు వినుకొండ తహసీల్దారు సురేష్ నాయక్ తెలిపారు.

బుధవారం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. విను కొండ టౌన్, వినుకొండ మండలంలో ఓటు హక్కు కలిగిన పట్టబద్ర పురుషులు 2501 మంది, 1432 మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు.టౌన్ మరియు రూరల్ లో మొత్తం 7 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



## సూపర్ సిక్స్ అమలులో ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



**తెనాలి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడానికి సూపర్ సిక్స్ పథకాలంటూ ఎన్నికల ముందు ఊదరగొట్టి, అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలల్లో అమలు చేసింది ఒక్క వృద్ధాప్య ఫెంక్షన్ పథకమేనని, మిగిలిన ఐదు పథకాల మాటేంటి అంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గ కన్వీనర్ అన్నా బత్తుని శివకుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.స్థానిక గంగానమ్మ పేటలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో, నియోజకవర్గ కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తుందని, ఈ తొమ్మిది నెలల్లో వృద్ధాప్య ఫెంక్షన్ వెయ్యి పెంచడం మినహా, ప్రజలకు పంచిన సంక్షేమం ఏమీ లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసే పరిస్థితిలో లేమని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నీతి ఆయోగ్ సమావేశంలో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఏదో విధంగా అధికారంలోకి రావాలని, అడ్డగోలుగా సూపర్ సిక్స్ హామీలంటూ, ప్రతి ఇంటికి కరపత్రాలు పంచారని, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసే పరిస్థితులు లేవని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఈ తొమ్మిది నెలల్లో 1.13 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని, ఇచ్చిన సంక్షేమం ఏమీ లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేశామని అన్నారు. పేదవాడికి సంక్షేమ ఫలాలు నేరుగా వారి ఖాతాల్లో వేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వానిదే అన్నారు. ఎన్నికల ముందు కూటమి నాయకులు, అబద్ధాలు నిజాలుగా, ప్రచారం చేశారని, అధికారంలోకి వచ్చాక, వారు చెప్పిన అబద్ధాలు వెలుగులోకి వచ్చాయన్నారు. అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక , సూపర్ సిక్స్ ఇవ్వలేము అనడం సరికాదని, వైయస్సార్ పార్టీ కోరేది ఒకటేనని సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి, ఎవరు ఎన్ని చెప్పినా, వాస్తవాలు మారవని అన్నారు. ఈ మీడియా సమావేశంలో వైసిపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గోల్డ్ రెహీమ, అధికార ప్రతినిధి కొడాలి క్రాంతి, పట్టణ వైసిపి,క్లస్టర్ టు అధ్యక్షులు దుబాయ్ బాబు, రాష్ట్ర నాయకులు బూరెల దుర్గాప్రసాద్, కటారి హరీష్ యలవర్తి సాంబశివరావు, ఎ. సిరి కృష్ణ, కౌన్సిలర్ యాతాటి అనిల్, కో ఆప్షన్ సభ్యులు షేక్ సుభాని, బీసీ సంఘ నాయకులు పెదలంక వెంకటేశ్వర్లు, కొలవాసు, కాళిదాసు సత్యం , అక్కిదాస్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అప్పుల పాపం.. ప్రజలకు శాపం

- ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పు
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై పెను భారం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలం చీకటి రోజులని, ఇది రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి రూ.10 లక్షల కోట్ల అప్పు రాష్ట్రం ప్రజలపై ఉందని , ఇది జగన్ చేసిన పాపమని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటు అభివృద్ధిపై దృష్టి పెడుతూనే మరో వైపు ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, రూ.1.40 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు.

**కేవలం ఏడు నెలల్లోనే...**

గడిచిన ఏడు నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి రూ.22 వేల కోట్ల బకాయిలను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. గత ప్రభుత్వంలో తెచ్చిన అప్పులన్నిటినీ విలాసాలకు వెచ్చించారని, దీంతో కీలకమైన సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం వంటివి మూలను పడ్డాయని మండిపడ్డారు.




**విలాసాలకే రూ.19,872 కోట్లు**

సెంటు పట్టాలు, రేషన్ బియ్యం, సచివాలయాలకు రంగులు, తాడేపల్లి ప్యాలెస్ వద్ద సెక్యూరిటీ, సర్వే రాళ్ల మీద జగన్ బొమ్మలు, రుషికొండపై విలాసవంతమైన భవనాలు, ప్రకటనల పేరుతో సాక్షికి దోపిడీ, తాడేపల్లి ప్యాలెస్ లో పెన్ను, పేపర్లు ఖర్చు, ప్యాలెస్ ముందు రోడ్డు నిర్మాణాలు, జగన్ జమానాలో ఎగ్ పఫ్ లు తినడానికైన ఖర్చు, మద్యం షాపుల్లో ఎలుకలు పట్టడానికి, జగన్ ఫ్యామిలీ పర్సనల్ టూర్ వంటి డాబులకు రూ. 19,872 కోట్లు దుబారా చేశారని విమర్శించారు.

**జగన్ కుటుంబం లూటీ రూ.8 లక్షల కోట్లు**

ఐదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని జగన్ రెడ్డి రూ.8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మండిపడ్డారు. భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్ అనుమతులు ఇలా ప్రతి చోటా ఆశ్రిత పక్షపాతానికి పాల్పడ్డారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ కు కీలకమైన సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టారని, టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోలు, రేషన్ బియ్యంలో చేతివాటం ఇలా ఎక్కడ చూసినా అవినీతిమయమని పేర్కొన్నారు. చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిల్లోనూ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడటం చూస్తే జగన్ రెడ్డి పాలనలో ఎంత అవినీతి జరిగిందో ప్రజలకు అర్థమవుతుందని వెల్లడించారు. ఇన్ని అడ్డంకులున్నా రాష్ట్ర ప్రభుత్వం అటు సంక్షేమాన్ని, ఇటు అభివృద్ధిని సమన్వయంతో ముందుకు నడిపిస్తోందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరారు.

## మహాత్ముడికి ఘనంగా ఘన నివాళి : కందుల వేణు వర్ధన్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** భారతదేశ జాతిపిత, భారతదేశ స్వాతంత్ర సమర యోధుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ (మహాత్మా గాంధీ) 77 వర్ధంతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు,తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు గురువారం తెనాలి లో నాజర్ పేట గాంధీ పార్క్ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబర్ 02 గుజరాత్ లోని పోర్ బందర్లో ఒక్క సామాన్య సాంప్రదాయక కుటుంబంలో జన్మించారు 13 ఏండ్ల వయస్సులో అప్పటి ఆచారము ప్రకారము కస్తూరిబాయి తో వివాహం జరిగింది 19 సంవత్సరాల వయస్సులో 1888 లో న్యాయశాస్త్ర విద్యాభ్యాసానికి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఇంగ్లాండ్ వెళ్ళారు ఆంగ్లేయుల పాలన నుండి




భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు ప్రజలందరు అతన్ని మహాత్ముడిని, జాతిపిత అనీ గౌరవిస్తారు సత్యము అహింస మోహన్ దాస్ కరంచంద్ గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 1948 జనవరి 30న మరణించారు ఇంతటి మహానీయుని ప్రతి ఒక్క భారతీయ పౌరుడు స్మరించుకోవాలి అనీ కందుల వేణు వర్ధన్ తెలిపారు


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

**పి. బాలు ( చిన కొండయ్య )**
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు
జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు
సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు,
ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి
ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు.
సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును.
మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

**పి. బాలు ( చిన కొండయ్య )** — బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

**జి.శ్రీనివాసరావు** — గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987

**ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)** — స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466

**జి.హిరన్మాయి(కన్నల్)** — నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |

# అంధుల అక్షర శిల్పి లూయి బ్రెయిలి : జిల్లా జడ్జి పార్థసారధి

**గుంటూరు మేజర్ న్యూస్ :**

అంధత్వం మనిషి శరీరానికే కానీ.. మానవ మేధస్సుకు ఏమాత్రం కాదని నిరూపించిన మహనీయుడు లూయి బ్రెయిలీ అని గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వై.వి.ఎస్.బి.జి.పార్థసారధి కొనియాడారు. అంధుల అక్షర శిల్పిగా ఆయనను అభివర్ణించారు. జాతీయ అందుల సమైక్య అమరావతి శాఖ ఆధ్వర్యంలో గురువారం గుంటూరు క్లబ్‌లో 216వ లూయి బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో జరిగిన పలు పోటీల్లో పెద్ద సంఖ్యలో అంధులు పోటీలు పడి పాల్గొనడం విశేషం. ఈ పోటీలను జిల్లా జడ్జి పార్థసారధి ప్రారంభించారు. అనంతరం జడ్జి పార్థసారధి మాట్లాడుతూ, వ్యక్తిగతంగా తాను అంధత్వాన్ని జయించడమే కాక యావత్ అంధులకు ప్రత్యేక లిపి ద్వారా సరికొత్త లోకాన్ని సృష్టించిన బ్రెయిలీ ఎందరికో ఆదర్శమని పేర్కొన్నారు. అంధత్వంతో ఎవరూ చింతించాల్సిన పని లేకుండా శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించి ముందడుగు వేసే ధైర్యాన్ని దృష్టి లోపం ఉన్నవారిలో నింపిన ధీశాలి అని తెలిపారు. లూయి బ్రెయిలీ జయంతి సందర్భంగా అంధులంతా, కష్టపడితే తన దరికి రానిది ఏదీ లేదన్న నమ్మకంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. సామాన్యులతో సమానంగా అన్ని రంగాలలో ముందుండేలా గట్టి సంకల్పాన్ని స్థిరపరుచుకోవాలని సూచించారు. వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు తామంతా ఎళ్ళవేళలా సిద్ధంగా ఉంటామని పార్థసారధి స్పష్టం చేశారు.అనంతరం పలు పోటీల్లో పాల్గొని



విజయం సాధించిన విజేతలకు ఏపీ బార్ కౌన్సిల్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్, గుంటూరు క్లబ్ డైరెక్టర్ వి బ్రహ్మారెడ్డి, కార్యదర్శి యస్ సాంబశివరావు, కోశాధికారి యమ్ భూపేన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో గుంటూరు క్లబ్ ఎప్పుడూ చురుకైన పాత్ర పోషిస్తూనే ఉంటుందని తెలిపారు. మానవత్వం ప్రదర్శించాల్సిన ప్రతి సందర్భంలోనూ ముందు వరుసలో ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో 4వ అదనపు జిల్లా జడ్జి ఆర్ శరత్‌బాబు, జిల్లా లీగల్ సర్వీస్ అధారిటీ కార్యదర్శి లీలావతి, ఎన్ ఎఫ్ బి ఐ అమరావతి కార్యదర్శి పి లక్ష్మీనారాయణ, కన్నా స్కూల్ కరస్పాండెంట్ కన్న బాబు, షిరిడి సాయి దీన జన సేవ సమితి ఛైర్మన్ ఏ పూర్ణచంద్రరావు, ఎన్ ఎఫ్ బి ఐ ఏ పి స్టేట్ అధ్యక్షుడు ఎస్ నాగార్జున, ఎన్ ఎఫ్ బి ఐ ఏపీ స్టేట్ ప్రధాన కార్యదర్శి ఎం రామసుబ్బయ్య, నేషనల్ సెక్రటరీ కె .నాగేశ్వరయ్య, ఏపీ జనరల్ సెక్రటరీ బి విజయ రామారావు, ఎన్ ఎఫ్ బి ఐ అమరావతి అధ్యక్షుడు ఎన్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం చేయబడిన ఉష్ణ మండల వ్యాధుల దినోత్సవం

**తెనాలి, మేజర్ న్యూస్**



నిర్లక్ష్యము చేయబడిన ఉష్ణ మండల వ్యాధుల దినోత్సవం సందర్భంగా తెనాలి పట్టణ సహాయమలేరియా అధికారివారి కార్యాలయంలో ఈఉష్ణ మండలవ్యాధులపై అవగాహన కార్యక్రమం, ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం మాట్లాడుతూ ప్రజలు ఉష్ణ మండల ప్రాంతాల్లో ఉండే వ్యాధులైన బోదకాలు డెంగ్యూ,,క్షయ,ఎయిడ్స్, మలేరియా వ్యాధి తదితర వ్యాధులపై అవగాహన కల్పించుకొనవలెనని తద్వారా వ్యాధులకు గురికాకుండా చూసుకొనవచ్చునని తెలిపారు ప్రపంచ ఆరోగ్య సంస్థ 20వ్యాధులను ఉష్ణ మండల వ్యాధులుగా గుర్తించగా మనదేశంలో 12 వ్యాధులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. 2025సంవత్సరం నాటికి ప్రపంచ ఆరోగ్య సంస్థ 'విస్మరిం పబడిన వ్యాధులను నిర్మూలించడానికి ఆరోగ్య సమానత్వాన్ని సాధించటం అని నినాదాన్ని ఇచ్చినదని తదనుగుణంగా మనం అవగాహన కల్గిఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందులపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వేములప్రియాంక మాట్లాడుతూ 2017లో ప్రపంచ ఆరోగ్య సంస్థ పాముకాటు, కుక్క కాటులను కూడాఈజాబితాలో చేర్చినాయని ఈ వ్యాధులపై ప్రజల అవగాహన కల్పించుకొనుట ద్వారా వారు అంగవైకల్యాన్ని కానీమరణానికి గురికాకుండా ఉండటమే కాక ఇతరులను కూడా వ్యాధుల బారిన పడకుండా రక్షించవచ్చునని తెలిపారు. అనంతరం సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మలేరియా వ్యాధిని 2027నాటికి పూర్తిగా నిర్మూలించి మలేరియా రహిత భారతదేశాన్ని రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అనంతరము సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ గుద్దంటి రవికుమార్ మాట్లాడుతూ బోధకాలునివారణకు ప్రతి బుధవారం పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణములోని బోదకాలువిభాగము నందు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని ప్రజలుఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. తదుపరి డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జి. శ్యామ్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియం లెప్ర అని బ్యాక్టీరియా వల్ల వస్తుందని సరైన కాలంలో చికిత్స చేసుకుంటే ఇతర వ్యాధుల వల్లనే దీనిని కూడా పూర్తిగా నిర్మూలించవచ్చునని ఎవరైనా స్పర్శ లేని మచ్చలు శరీరము మీద ఉన్నట్లయితే వెంటనే మీ సమీప ఆరోగ్య కార్యకర్తలను గాని ఆశా కార్యకర్తలను గాని సంప్రదించితగు సహాయము పొందవచ్చునని తెలిపారు. అనంతరము లేప్రా సొసైటీ నుంచి రమణ పాల్గొని వారి సంస్థ నుండి బోదకాలు వారికి ఉచితంగా పాదరక్షలు పంపిణీ చేయడమే కాక ప్రతినెలా మూడో బుధవారం బోదకాలు ఉన్నవారికి ఫిజియోథెరపీ కూడా చేస్తున్నామని ప్రజల్ని అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారులు అందె బాలచంద్రమౌళి, శ్రీకంఠ ఉమాకాంత్, శివ గణేష్ ఆరోగ్య పర్యవేక్షకులు ఆరోగ్య కార్యకర్తలు నందుల పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వార్డ్ హెల్త్ సెక్రటరీస్ మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు బోధకాలు వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం బోదకాలుతో బాధపడుతున్న వారికి సెల్ఫ్ కేర్ కిట్లను పంపిణీ చేశారు అనంతరం వారందరూ కలిసి ఈకార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.


# ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన మున్సిపల్ సమావేశం











**వినుకొండ మేజర్ న్యూస్**

మున్సిపల్ అప్పులు తెలపకుండా ఎందుకు దాస్తున్నారు – అప్పులు ఏలా తీరుస్తారు అని ప్రశ్నించిన కౌన్సిలర్లు ఒకే సమయానికి ప్రత్యేక సమావేశం – అత్యవసర సమావేశం ఏలా నిర్వహిస్తారని అధికారులను ప్రశ్నించిన ఛైర్మన్ దస్తగిరి పురపాలక సంఘం ప్రత్యేక సమావేశం ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన మున్సిపల్ సమావేశం హాలు నందు నిర్వహించారు... ఈ సమావేశంలో 2025 – 2026 సంవత్సరపు బడ్జెట్ అంచనాలు మరియు 2024 – 2025 సంవత్సరపు సవరించబడిన బడ్జెట్ అంచనాల ప్రతిపాదనలు పై సభ్యులు చర్చించారు... అనంతరం సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ అప్పులు తెలపకుండా ఎందుకు దాస్తున్నారని – అప్పులు ఏలా తీరుస్తారని – అసలు అప్పులు తీరుస్తారా లేదా అని ప్రశ్నించారు... ఆదాయాన్ని మించి అప్పులు మున్సిపాలిటీ కి ఉన్నాయా అని అడిగారు.... ఎన్ ఎస్ పీ కాలువ మీద ఏర్పాటు చేసిన ఛైర్మన్ పేరు ఎందుకు తోలగించారు, ఛైర్మన్ పదవిలో లేరా అని కౌన్సిలర్ షకీలా అధికారులను నిలదీశారు. అనంతరం ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి మాట్లాడుతూ గురువారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం, అత్యవసర సమావేశం ఒకే సమయానికి ఏలా నిర్వహిస్తారని అధికారులను ప్రశ్నించారు... బడ్జెట్ ప్రతిపాదనలకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు... అత్యవసర సమావేశంను క్యాన్సిల్ చేస్తున్నట్లు ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి తెలిపారు.

# అభివృద్ధి పథంలో 12వ డివిజన్ కార్పొరేటర్ చిష్టి

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థలోని 12వ డివిజన్ లో అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నా యని, ఈ డివిజన్ ను ఉత్తమ డివిజన్ గా తీర్చి దిద్దడమే కర్తవ్యంగా పెట్టుకున్నానని 12వ డివిజన్ కార్పొరేటర్ చీష్టి పేర్కొన్నారు. ప్రభుత్వం మారిన తర్వాతే అభివృద్ధి పనులు తమ డివిజన్లో వేగం పంచుకుందామని పేర్కొన్నారు. 12 డివిజన్లో చేపట్టే ప్రతి కార్యక్రమానికి కానీ స్వయంగా దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నట్లుగా తెలిపారు. ప్రతి వీధికి రోడ్లు రెయిన్ కాలువలతో పాటు మంచినీళ్లు సదుపాయం ఉండేలా తగు జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. తమ్ముడు నగరానికి కేంద్ర బిందువుగా మధ్యలో ఉన్నప్పటికీ తమ డివిజన్ అభివృద్ధి పథంలో వెనకబడి ఉందన్నారు. తమ వార్డు ప్రజల అదృష్టం మేరకు స్థానిక ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ సహకారంతో అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్లు వేయించి మరీ పనులు చేపడుతున్నట్లుగా ఆయన తెలిపారు.

